Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280


# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 19 | హైదరాబాద్ | 10 గురువారం, అక్టోబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-




# పేట్రేగిపోతున్న అక్రమార్కులు



- అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడేనా... ?
- విచ్ఛల విడిగా పంక్షన్ హాల్స్ నిర్మాణాలు..
- మంత్రుల పేర్లు చెప్పి పబ్బం గడుపుకుంటున్న కేటు గాల్లు..
- హెచ్ఎండిఏకు రూ. 4 కోట్ల మేరకు ఎగవేత ...
- మాకు నోటీసులా... ? డోంట్ కేర్ ..
- సీతక్క , శ్రీధర్ బాబే మాఇంటికొస్తారు..
- మీ లెక్కేంతా... ఆపే దమ్ము ధైర్యం మీకుందా...?
- సీతక్క, శ్రీధర్ బాబులు స్పందించకుంటే అనార్ధమే...



(తెలంగాణవీణ– కీసర)

కీసర మండలంలో అక్రమ నిర్మాణదారులు పెట్రెగిపోయి సంబంధిత అధికారులకే సవాలు విసురుతున్నారు. మంత్రుల అండదండలతో అక్రమ నిర్మాణదారులు యథేచ్ఛగా సాగిస్తూ చెలరెగిపోతున్నారు. హెచ్ఎండీఏకు చెల్లించాల్సిన రూ. 4 కోట్ల రూపాయాలు ఎగేయటమే కాకుండా అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ మాకే నోటీసులు జారీ చేస్తారా డెంట్ కేర్ అనే పరిస్థితి ఈ మండలంలో నెలకొంది. మండల పరిధిలోని చీర్యాల రహాదారి పక్కన, గొదుమకుంట గ్రామంలో జోరుగా సాగుతున్న పంక్షన్ హాల్ యాజమాన్యం మంత్రుల పేరు చెప్పుకుని సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకుండా భయభ్రాంతులకు గురిచేయడంతో అధికారులు సైతం బెంబేలెత్తిపోతున్నారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకుని బ్రతికే కొందరు గల్లి లీడర్లు ఏకంగా రాష్ట్ర మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబుల పేరు చెప్పి చలాయించడం ఈ ప్రాంతంలో దుమారం రేపుతోంది. మంత్రులు సీతక్క , శ్రీధర్ బాబుల పేరు చెప్పుకునే బారీ ఎత్తున పంక్షన్ హాల్స్ అక్రమ నిర్మాణాలు సాగుతున్న నేపథ్యంలో మంత్రుల పేరు బదనామైయ్యే పరిస్థితి నెలకొందని అధికార పార్టీ శ్రేణులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల పేర్లు చెప్పుకుని పబ్బం గడుపుకుంటున్న దళారులు , అక్రమనిర్మాణదారులపై చర్యలు తీసుకొవాలని కీసర మండంల ప్రజలు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇదిలాగే కొనసాగితే సీతక్క, శ్రీధర్ బాబు పేర్లు ఈ ముకా బదనాం చేసే పరిస్థితి నెలకొందని రాజకీయ విశ్లేషకులు సైతం ఆక్షేపిస్తున్నారు.

## కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

### హర్యానా ఫలితాలపై వక్రభాష్యాలు

### మండిపడ్డ ప్రధాని మోడీ



ముంబయి,అక్టోబర్9 తెలంగాణ వీణ


సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ..హిందువులను విభజించాలని చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ తీరును విమర్శిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నా రని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు.

వివరాలు 2లో

## మా తొలి ప్రాధాన్యం కాశ్మీర్‌కు రాష్ట్ర హోదానే

### అధికారం చేపట్టగానే దీనిపైనే తీర్మానిస్తాం

### కాబోయే సిఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన



శ్రీనగర్,అక్టోబర్9 తెలంగాణ వీణ

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ గెలుపు అనంతరం సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడతారని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే జమ్మూ-కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధానికి సమర్పిస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసగా ఉంటాయన్నారు.

వివరాలు 2లో



## కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే

### 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం



-సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి
వారిని తీర్చి దిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది
-సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
-ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
-డీఎస్సీ నియాక పత్రాల అందచేతలో సిఎం రేవంత్

జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి.



హైదరాబాద్,అక్టోబర్ 9తెలంగాణ వీణ :

సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు.

వివరాలు 2లో

Title Code : 12280
Email : telanganaveenaofficial@gmail.com
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## ఓడిపోతే ఇవిఎంలది తప్పా

హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. హర్యానాలో బిజెపి హ్యాట్రిక్ విజయం సాధించగా కాశ్మీర్‌లో ఇండియా కూటమి గెలిచింది. ఎన్‌సితో పొత్తు ద్వారా కాశ్మీర్‌లో కాంగ్రెస్ కొన్ని సీట్లు సాధించుకో గలిగింది. ఇక హర్యానాలో గెలుస్తారని సర్వేలు చెప్పినా..అనూహ్యంగా బిజెపి పుంజుకుని విజయం సాధించింది.ఇంతవరకు బాగానే ఉన్నా..మరోమారు కాంగ్రెస్ తన అనుమానాలను బయటపెట్టింది. ఇవిఎంల ట్యాంపరింగ్ అంటూ పాత పాట పాడింది. కాశ్మీర్‌లో కూడా ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి గెలిచేది. హర్యానాలో ట్యాంపర్ చేసిన బిజెపి,కాశ్మీర్‌ను మాత్రం వదులుకుంటుందా అన్నదే ప్రశ్న. కాంగ్రెస్ ఆరోపణలు చేస్తే రెండు రాష్ట్రాలపై చేయాలి. వారు గెలిచిన కర్నాటక, తెలంగానల పైనా చేయాలి. కానీ గెలిచిన చోట వదిలి ఓడిన చోట ట్యాంపరింగ్ అంటే ప్రజలు నమ్మడానికి సిద్దంగా లేరు. పదేళ్ల యూపిఎ పాలన అంతా ట్యాంపరింగ్ గెలుపుతో నడిచిందా అన్నది కూడా కాంగ్రెస్ చెప్పాలి. ట్యాంపరింగ్ అనుమానాలపై ఇప్పటికే నివృత్తి జరిగింది. ఇసి పలు సందర్భాల్లో వాటిని ఎలా వినియోగిస్తున్నదీ వివరించింది. టెక్నికల్ టీమ్ వాటిని సరిచూసింది. ఈ క్రమంలో ఇవిఎంలపై అనుమానాలను మాత్రం బిజెపి కొట్టి పారేస్తోంది. సాంకేతికత అభివృద్ధి చెందిన తరుణంలో దీనిపై అనుమానాలు అక్కర్లేదు. ఇవిఎంల ట్యాంపరింగ్ పై అనుమానాలు వ్యక్తం చేస్తూ..తమను ప్రజలు తిరస్కరించారన్న నిజాన్ని కాంగ్రెస్ అంగీకరించడం లేదని అందరూ గుర్తుంచుకోవాలి. గతంలో అనేకమార్లు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ ఈ విషయంలో ఆనాడు అనుమానాలు వ్యక్తం చేయలేదు. తాజాగా ఇప్పుడు మారోమారు ఇవిఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇవిఎంలతోనే గతంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ నిస్సిగ్గుగా మాట్లాడడం దారుణం కాక మరోటి కాదు. ఇకపోతే కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేస్తున్నప్పుడల్లా ఓటమి చెందుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియాకూటమితో పోవడంతోనే ఈ మాత్రం సీట్లు సాధించగలిగింది.హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి శరాఘాతంగా మారడంతో నెపాన్ని ఇవిఎంలపైకి నెట్టేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓ 30 పార్టీలతో జతకట్టి 'ఇండియన్ నేషనల్ డెవలప్ మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ ఇండియా పేరుతో కూటమిని కట్టి భారతీయ జనతా పార్టీని కొంత మేర నిలువరించగలిగింది. అంతే తప్ప బీజేపీ సారథ్యంలోని 'నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఎ విజయాన్ని మాత్రం అడ్డుకోలేకపోయింది. గత పదేళ్లలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను చూస్తే బీజేపీతో ముఖాముఖి తలపడ్డ అనేక సందర్భాల్లో ఓటమి పాలవుతూ వస్తోందని అర్థమవుతోంది.తాజాగా జరిగిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒంటరిగా బీజేపీని ఢీకొట్టలేక హర్యానాలో చతికిలపడగా.. జమ్ము-కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌తో జతకట్టి గెలుపును సొంతం చేసుకుంది. ఇంకా లోతుగా వెళ్తే.. ఇక్కడ బీజేపీతో కాంగ్రెస్ నేరుగా తలపడ్డ చోట్ల కమలదళానిదే పైచేయి. కాంగ్రెస్ పోటీ చేసిన 39 సీట్లలో కేవలం 6 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది. కాంగ్రెస్ గెలిచిన సీట్లలో ఒక్కటి కూడా హిందూ జనాభా ఎక్కువగా ఉన్న సీటు లేదు. గెలిచిన అభ్యర్థుల్లో ఒక్కరు కూడా హిందువు లేరు. దీన్ని బట్టి ఆ కొన్ని సీట్లు కూడా నేషనల్ కాన్ఫరెన్స్ పుణ్యమే అని స్పష్టమవుతోంది. హర్యానాలో జాట్-దళిత-మైనారిటీ కాంబినేషన్‌తో ఒంటరిగా గెలుపొందాలని చేసిన ప్రయత్నం చాలావరకు కలిసొచ్చినా.. జాటేతర వర్గాలు బీజేపీ వైపు ఏకీకృతం కావడంతో అనుకున్నది సాధించలేకపోయింది. కనీసం ఆమ్ ఆద్మీ పార్టీ, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, బహుజన్ సమాజ్ పార్టీలలో ఏ ఒక్క పార్టీతో పొత్తు పెట్టుకున్నా పరిస్థితి మరోలా ఉండేదని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఎందుకంటే బీజేపీ, కాంగ్రెస్ సాధించిన ఓట్ల శాతంలో వ్యత్యాసం 1 శాతం కంటే తక్కువే. బీజేపీ 39.94 శాతం ఓట్లతో 48 సీట్లు గెలుపొందగా, కాంగ్రెస్ 39.09శాతం ఓట్లు సాధించినప్పటికీ 37 సీట్లకే పరిమితం కావాల్సి వచ్చింది. అనేక నియోజకవర్గాల్లో గెలుపోటముల మధ్య తేడా వందల్లోనే ఉంది. ఈ పరిస్థితుల్లో ఏ ఇతర పార్టీతో జతకట్టినా కాంగ్రెస్ అధికారం సాధించగలిగేదని స్పష్టమవుతోంది. జాతీయస్థాయిలో బీజేపీని ఓడించడమే ఏకైక లక్ష్యంగా 30 పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన కాంగ్రెస్, అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో కొన్నిచోట్ల మాత్రం తాను మాత్రమే గెలవాలి.. మరొకరికి భాగం ఉండరాదు అన్నట్టుగా వ్యవహరించింది. తనకు తగిన బలం లేదు అనుకున్న రాష్ట్రాల్లో మాత్రమే స్థానికంగా బలంగా ఉన్న ప్రాంతీయపార్టీలతో జట్టుకట్టి పోటీ చేస్తోంది. 2022లో మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో బీజేపీతో కాంగ్రెస్ నేరుగా తలపడి ఓటమిపాలైంది. ఉత్తరాదిన హిమాచల్‌లో మాత్రమే గెలుపొందగలిగింది. తెలంగాణలో విజయం సాధించినప్పటికీ.. అక్కడ పోటీపడింది కేవలం బీజేపీతో మాత్రమే కాదు. అప్పటి వరకు తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితితో తలపడి ముక్కోణపు పోటీలో 39 శాతం ఓట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. ఈ లెక్కన చూస్తే బీజేపీతో నేరుగా తలపడడంలో కాంగ్రెస్ తడబడుతోందని స్పష్టమవుతోంది. ఓ ఇద్దరు ముగ్గురిని వెంటేసుకుని వెళ్తేనో.. లేకపోతే ముక్కోణపు పోటీ లేదా బహుముఖ పోటీ ఉన్నప్పుడో కాంగ్రెస్ విజయాలు సాధించగల్గుతోంది. ఈ విజయాలను విశ్లేషించుకుని కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగాలి. ఇవిఎంలపై నెపాన్ని నెట్టేసి, అది మోడీ కుట్ర అంటూ సాగితే ప్రజలు స్వాగతించరని గుర్తించాలి. హర్యానాలో ఓటమి గుణపాఠం కావాలి. మరింత పట్టుదలగా పనిచేయాలి. అధికారం ఉన్న రాష్ట్రాల్లో ఆదర్శ పాలన అందించాలి. ఢిల్లీ ప్రదక్షిణలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. చీటికిమాటికీ మంత్రులు, ముఖ్యమంత్రులను ఢిల్లీకి పిలిపించుకునే సంస్కృతి పోవాలి. కాంగ్రెస్ తన లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగితేనే ప్రజలు ఆదరిస్తారు.

# కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొఱివి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక పక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక పక్రియ పూర్తి చేశాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల మేలు కోసం విశ్రాంతి తీసుకోకుండా శ్రమిస్తున్నాం. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలి. తెలంగాణ సమాజంపై బీఆర్ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ అంటోంది.. ఇది న్యాయమా? బీఆర్ఎస్‌కు అధికారం రాదు.. తెలంగాణ ప్రజలు ఇవ్వరని మరోమారు స్పష్టం చేశారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాం. రాష్ట్రంలో ఏటా 1.10లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నారు. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారంభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్లు జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అ÷-లథెట్లకు బంగారు పతకాలు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మా తొలి ప్రాధాన్యం కాశ్మీర్‌కు రాష్ట్ర హోదానే

మొదటి పేజీ తరువాయి

కొందరు నేతలు జమ్మూకశ్మీర్‌ను దిల్లీతో పోల్చడంపై ఆయన మండిపడ్డారు. కశ్మీర్‌ను దిల్లీతో పోల్చవద్దని..ఎందుకంటే దేశ రాజధానికి రాష్ట్ర హోదా ఇస్తామని ఎవరూ చెప్పలేదన్నారు. కానీ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని, హోంమంత్రి, భాజపా సీనియర్ మంత్రులు చెప్పారని పేర్కొన్నారు. 2019 వరకు జమ్మూకశ్మీర్ రాష్ట్రంగానే ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం, అభివృద్ధికి బాటలు వేయడం కోసం రాష్ట్ర హోదా తప్పనిసరి అని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉన్న రాజకీయ పార్టీలను భాజపా లక్ష్యంగా చేసుకొని.. బలహీనపరచడానికి ప్రయత్నించిందని దుయ్యబట్టారు. కానీ ఆ పార్టీ ఎత్తులు ఫలించలేదన్నారు. ముఖ్యమంత్రిగా తన పేరును తన తండ్రి ప్రకటించడంపై ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం మిత్రపక్షాలతో చర్చలు జరిపి ఈవిషయంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతోపాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలన్నది ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది. ఒమర్ అబ్దుల్లా కూడా గత అయిదేళ్లుగా అందుకోసమే తీవ్రంగా శ్రమిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంతవరకూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో అడుగుపెట్టబోనని అన్న ఒమర్.. యూటర్న్ తీసుకొని, అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించే వరకు తన ప్రయత్నాన్ని విరమించుకోనని పట్టుదలతో ఉన్నారు.

## కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి

మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారని మోదీ అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్

### హామీలకు పైసలు లేకున్నా మూసీ ముచ్చటేందో- సర్కార్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్ 9తెలంగాణ వీణ**



అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పొగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేడు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమిషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట. ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు.

# హర్యానాలో గెలుపును చేజేతులా జారవిడుచుకున్నారు

### -అంతర్గ విభేదాలే కాంగ్రెస్ ఓటమికి కారణం-ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ విమర్శలు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 9 తెలంగాణ వీణ**



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీపై గెలుపును చేజేతులారా జారవిడుచుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ బుధవారంనాడు విమర్శలు గుప్పించారు. తమ ఓటమికి ఈవీఎంలను కాంగ్రెస్ తప్పుపట్టడంపై ఆక్షేపణ తెలిపారు. ఈవీఎంలను తప్పుపట్టడం చాలా సులభమని, ఈవీఎంల వల్ల మీరు (కాంగ్రెస్) నెగ్గినప్పుడు మాట్లాడరని, ఓడిపోతే మాత్రం ఈవీఎంలను తప్పు పడుతుంటారని అన్నారు. ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయేందుకు అనేక ప్రతికూల అంశాలు ఉన్నాయి. హర్యానాలో ప్రభుత్వ వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాల వల్లే బీజేపీ గెలిచింది. పరిస్థితిని బీజేపీ తనకు అనుకూలంగా మార్చుకుందని ఒవైసీ విశ్లేషించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ప్రభుత్వ వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ఉపయోగించుకుని ఉండాల్సిందని, కానీ ఆ పార్టీ అంతర్గత వ్యవహారాలు బీజేపీకి లబ్ధి చేకూర్చాయని అన్నారు. బీజేపీకి ఏ చిన్న అవకాశం ఇచ్చినా ఎన్నికల్లో దానిని తమకు అనూకులంగా మార్చుకుంటుందని చెప్పారు. బీజేపీ విజయానికి విద్వేష ప్రచారమే కారణమని అనడం సరికాదని 2024 పార్లమెంటు ఎన్నికల తర్వాత కూడా తాను చెప్పానని, సమయం వచ్చినప్పుడు కూడా తాను తరచు ఈ విషయం చెబుతూనే ఉంటానని అన్నారు. 'మరి బీజేపీ విజయానికి కారణం ఎవరు? మీరే (కాంగ్రెస్) ప్రధాన విపక్షంగా ఉన్నారు. బీజేపీని ఓడించే సువర్ణావకాశం మీకు ఉంది. కానీ ఆ అవకాశం ఉపయోగించుకోవడంలో మీరు విఫలం అయ్యారని కాంగ్రెస్ పార్టీని ఒవైసీ తప్పుపట్టారు. హర్యానా ఫలితాలను తాము అంగీకరించడం లేదని, అనేక చోట్ల పోలింగ్ పక్రియలో అవకతవకలు జరిగాయని, ఈవీఎం తప్పిదాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ నేతలు పలువురు ఆరోపించారు. హిసార్, మహేంద్రగఢ్, పానిపట్‌లలో 99 శాతం బ్యాటరీ ఉన్న మిషీన్లతో బీజేపీ గెలిచిందని, కాంగ్రెస్ 60-70 బ్యాటరీ లెవల్స్ ఉన్న ఈవీఎంలతో గెలిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సైతం వివిధ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వచ్చాయని, వాటిని భారత ఎన్నికల కమిషన్ దృష్టికి తెస్తామని చెప్పారు. కాగా, ఫలితాలను అప్‌డేట్ చేయడంలో జాప్యం జరిగిందని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ ఇప్పటికే ఆరోపణలను చేయగా, వాటిని ఈసీఐ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలని కొట్టిపారేసింది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# విద్యారంగా అభివృద్ధియే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

తెలంగాణ వీణ గజ్వేల్

గత పదేళ్లుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ కొలువుల జాతర వారి జీవితాల్లో కొత్త వెలుగు నింపుతుందని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడేపల్లి భాస్కర్ గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. ఈరోజు నూతన ఉపాధ్యాయ అభ్యర్థులు గజ్వేల్ ఐఓసి కార్యాలయం నుంచి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ సర్టిఫికెట్లు పొందటానికి హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం బయలుదేరుతున్న సందర్భంగా వారిని కలిసి అభినందించడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో గౌరవంతమైన వృత్తి ఏదైనా ఉన్నది అంటే అది ఉపాధ్యాయ వృత్తి అని దానిని మీరు చేపట్టబోతున్నారని సమాజాన్ని మంచిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది తమ కృషితో విద్యార్థులకు సమాజానికి ఉపయోగపడే విధంగా తయారు చేయాల్సిన గురుత్రర బాధ్యత ఉందని అలాగే అలాగే ప్రైవేట్ విద్యా సంస్థలకు పోటీగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరిపి విద్య వ్యాపారికరణ నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులదేని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుఖేందర్ రెడ్డి డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, అశోక్ రెడ్డి, నక్క రాముడు, దప్పు గణేష్, గుంటుకు బిక్షపతి, సురేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు







# బాధ్యతలు స్వీకరించిన గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకమండలి

తెలంగాణ వీణ గజ్వేల్

అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. వర్షాభావ నేపథ్యంలో సాదాసీదాగా బాధ్యతలు స్వీకరించినట్లు చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోగా, త్వరలోనే పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని వారు చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గజ్వేల్ మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లక్ష్యంగా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కాగా తమ నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి లకు రుణపడి ఉండడంతో పాటు వారి ఆశయాల కనుగుణంగా పనిచేస్తామని వివరించారు. కాగా వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ డైరెక్టర్గా ఉప్పల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, డాక్టర్ వహీద్, యాదయ్య, నల్ల భానుప్రియ, రామా గౌడ్, నర్సింలు గౌడ్, వెంకటస్వామి లు డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. కాగా మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ పాలకమండలిచే బాధ్యతలు స్వీకరింపజేశారు.



# బాలల రక్షణ ,సంరక్షణ పై అవగాహన..

తెలంగాణ వీణ సిద్దిపేట ప్రతినిధి:

సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో బాలల రక్షణ ,సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షమా శాఖ ,బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పోక్సో ఆక్ట్ ,సెల్ఫ్ అవేర్నెస్ బాల కార్మికుల గురించి మరియు చైల్డ్ మ్యారేజ్ గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది. జీరో 0 నుండి 18 సంవత్సరాలు గల బాల బాలికల యొక్క రక్షణ ,సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని అన్నారు .స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ , బాలల అబ్యూజ్ ,బాల కార్మికుల వ్యవస్థ పై అహగహాన కల్పించారు. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని తెలిపారు .చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమలో బాలల పరిరక్షణ విభాగం నుండి కనకరాజు,గ్రామ కార్యదర్శి యాదగిరి యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# కరికే రేణుక కుటుంబానికి 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం

దుబ్బాక అక్టోబర్ 10తెలంగాణ వీణ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలోని కరికే రేణుకఅనారోగ్యంతో మృతి చెందిన సంఘటన తెలుసుకొని వారి కుటుంబానికి బిజెపి నాయకులు రేపాక దేవి రెడ్డి 25 కిలోలబియ్యం అందజేశారు. సొంటె తిరుపతి గౌడ్ 25 కిలోల బియ్యం సాయంగా అందించినారు ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మ్యాదరి నర్సింలు. మాట్లాడుతూ రేణుక కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారికి ఎవరైనా దాతలు ఉంటే చదువు ఖర్చులకు ఆదుకొని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి కరికే రాములు . కరికే నరేష్. మాదుగుల పరుశరాములు యాదవు.కొక్కు అంజయ్య. ఎర్ర ప్రభాకర్ పాల్గొన్నార. వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని ధీమా వ్యక్తం చేశారు.



# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఉద్దేశంతోనే ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు కలెక్టర్

ప్రతి మండలంలో గ్రామాల్లో పండుగవాతావరణంలోఘనంగా బతుకమ్మ సంబరాలు

యువజన క్రీడల నిర్వహణ శాఖలిఆధ్వర్యంలో క్రీడాకారులు యువత ఉత్సాహభరితమైన వాతావరణంలో 2కె రన్

తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

తెలంగాణ వీణ: మెదక్

బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ విజయవంతం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో మెదక్ స్టేడియం చౌరస్తా నుండి రాందాస్ చౌరస్తా వరకు టూ కె రన్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై టు కే రన్ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలో క్రీడాకారులు యువత పాల్గొని ఉత్సాహభరితమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు భావితరాలకు చాటి చెప్పే విధంగాజిల్లాలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగానిర్వహించుకుంటున్నారని ఈ సంబరాల్లో భాగంగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు 2కె రన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని చెప్పారు. జిల్లాలో అన్ని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో పిల్లలకు వ్యాచారచన , క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని దసరా పండుగను తెలంగాణ ఆడబిడ్డలు పెద్ద ఎత్తున జరుపుకుంటారని ఆ సంస్కృతిని మనం ఇంకా కొనసాగించే విధంగా ప్రచారం కల్పించే విధంగా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు .మహిళలకు బాలికలకు ఎంతో ప్రాముఖ్యతనిస్తూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పడానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈరోజు కలెక్టరేట్లో కూడా పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నామని. తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి, వై దామోదర్ రెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారి కే రామచంద్రరాజు, ఇతర క్రీడాకారులు, క్రీడాకారిణులు, పోలీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

తెలంగాణ వీణ, గజ్వేల్

బతుకమ్మ పండగ ఏర్పాట్లను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి గుప్తా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఏర్పాట్ల నిమిత్తం పట్టణంలోని పాండవుల చెరువును, ఊర చెరువును, బడి చెరువు, క్యాసారం చెరువును, సంగుపల్లి చెరువులపై గల విద్యుత్తు స్తంభాల ఏర్పాట్లను, సానిటేషన్ పనులను, బూషెస్ క్లినింగ్ పనులను పరిశీలించారు. అదేవిధంగా సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ కి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్ ఉన్నారు.





# కాంగ్రెస్ పోరాటంతో నిజమైన దసరా పండుగ చేసుకుంటున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు

తెలంగాణ వీణ గజ్వేల్

– చెక్కుల పంపిణీకి ప్రత్యేక శ్రద్ధ చూపిన జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు కొండ సురేఖ మేడమ్ గారికి జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి జిల్లా కలెక్టర్ గారికి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు– గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ గత కొన్నాళ్లుగా ఎదురు చూస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నీ అధికారులు చేపట్టటం హర్షణీయం గత కొన్ని రోజులుగా స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్య వైఖరిని ఎండబడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాట ఫలితంగా ఈరోజు లబ్ధిదారులకు లాభం చేకూరిందని అలాగే గజ్వేల్ నియోజకవర్గం లో అన్ని మండల కేంద్రంలో అధికారులు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో రెండు రోజుల ముందే దసరా పండుగ చేసుకుంటున్నట్టు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో జగదేవ్ పూర్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్గల్ మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, వర్గల్ మాజీ ఎంపీపీ మోహన్, ధర్మారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ అధ్యక్షులు మల్లేశం యాదవ్, దప్పు గణేష్, జగన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ విద్యాధరి క్షేత్రంలో వైభవంగా మూలా నక్షత్ర విశేష పూజలు

- స్వర్ణ కిరీటంతో దర్శనమిచ్చిన అమ్మవారు
- క్షేత్రాన్ని దర్శించుకున్న పుష్పగిరి, శ్రీగురు మదనానంద పీఠాధిపతులు
- క్షేత్రానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

తెలంగాణ వీణ, గజ్వేల్



ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా బుధవారం మూల నక్షత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారు జామున వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల మంత్రోశ్చరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్ , బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి మూల నక్షత్ర విశేష పూజలకు అంకురార్పన చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి పుష్పగిరి పీఠాధిపతి శ్రీ నృసింహ భారతి స్వామీజీ మహాభిషేకము, విశేష పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష పుష్పార్చన, చండీ హెూమం, పుస్తక స్వరూపిణి సరస్వతి పూజ, చతు శష్ఠ్యుపచార పూజలు, సప్తశతి పారాయణం, మూలమంత్ర హవనము తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు . అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా శ్రీ విద్యా సరస్వతి మాత స్వర్ణ కిరీటంతో భక్తులకు దివ్యదర్శనం కల్పించారు . తెల్లవారుజాము నుండి సాయంత్రం ఐదు గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగగా , తమ పిల్లలకు భక్తులు అక్షర స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాల్లో పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర నృసింహ భారతి స్వామి, శ్రీ గురుమదనానంద పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి, శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామి, మిషన్ భగీరథ ఈన్సి చంద్రమౌళి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. అలాగే వేలాదిగా తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా 24గంటలు పని చేస్తా....

- పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి
- యువతకు ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తా...
- భారతరాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు

తెలంగాణ వీణ సిద్దిపేట ప్రతినిధి

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భారత రాష్ట్ర సమితి (బీ. ఆర్.ఎస్) పార్టీ ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రముఖ విద్యావేత్తలు పిడిశెట్టి రాజు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చౌరస్తా లో వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా తమ ఓటు నమోదు చేసుకోవాలని ఓటరు నమోదు పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రానున్న కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు. అనంతరం అయన మాట్లాడుతూ తన ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువతకు ఒక వృత్తి నైపుణ్యం కేంద్రంతో పాటు పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న వారికీ ఉచిత శిక్షణతో పాటు లైబ్రరీ కృషి చేస్తానని అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 24గంటలు పని చేస్థానని, ప్రతి ఒక్కరికి బాసటగా నిలిచి వారి పక్షాన పోరాడతానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల(కే. జీ. వీ. బీ ) లోని ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ (ఎం టి ఎస్ ) అమలు చేసి వేతనాలు ఇవ్వాలని ఉపాధ్యాయుల డిమాండ్ ఉందని.... వారి సమస్యలు ప్రభుత్వ దృష్టికీ తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ ( పీ ఆర్ సి) అమలు, డీ. ఏ పెంపు, ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యలపై ప్రభుత్వం ద్రుష్టి కీ తీసుకెళ్తానని అన్నారు.



# నవంబర్ 8 నుంచి సీఎం రేవంత్ రెడ్డి టోర్నీ..కాంగ్రెస్ నేత, న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ

తెలంగాణ వీణ సిద్దిపేట ప్రతినిధి:

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నవంబర్ 8వ తేదీ నుంచి సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ నేత, హైకోర్ట్ న్యాయవాది గడ్డం శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ టోర్నీని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నీలో గెలుపొందిన విజేతకు రూ.2 లక్షలు, రన్నరప్ కు ఒక లక్ష, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కు రూ.50 వేలు, అత్యధిక వికెట్లు తీసిన వారికి రూ.25 వేలు ప్రైజ్ మనీగా అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకుల మద్దతుతో ఈ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉత్సాహ వంతులైన యువకులు ఈ టోర్నీలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# విద్యనే ఆయుధంగా మలుచుకుని స్వేరోస్ పని చేస్తుంది

## జ్ఞాన సమాజమే లక్ష్యంగా ముందుకు

## సిగరెట్, మద్యపానం, వరకట్నం నిషేధించింది

## బీ ఆర్ ఎస్ నేత, స్వేరో నెట్ వర్క్ వ్యవస్థాపకులు

## ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

**తెలంగాణ వీణ సిద్దిపేట ప్రతినిధి:**

విద్యనే ఆయుధంగా మలుచుకుని స్వేరోస్ పనిచేస్తుందని బీ ఆర్ ఎస్ నేత, స్వేరో సంస్థ వ్యవస్థాపకులు అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుదవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హెూటల్లో స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ స్వేరోస్ నెట్ వర్క్ వివిధ రాష్ట్రాలలో విస్తరించిందన్నారు. విద్యనే ఆయుధంగా మలుచుకుని ఈ నెట్ వర్క్ పనిచేస్తుందని పేర్కొన్నారు. స్వేరో నెట్ వర్క్ 2012 అక్టోబర్ 22 న ఏర్పడి దశాబ్దకాలం అయిందని తెలిపారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్ అయినా విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఎంతో మంది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందన్నారు. సామాజిక రుగ్మతలపై స్వేరోస్ పోరాటం చేస్తుందని చెప్పారు. సేరోస్ సిగరెట్, గుట్కా, మద్యపానం, వరకట్నం ను పూర్తిగా నిషేధించిందని చెప్పారు. కులాలకు మతాలకు అతీతంగా ఈ నెట్ వర్క్ పనిచేస్తుందని అన్నారు. జ్ఞాన సమాజమే లక్ష్యంగా వివిధ ఖండాలలో స్వేరోస్ పనిచేస్తుందని తెలిపారు. గంజాయి , డ్రగ్స్ కి వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. ఈ నెల 27నా బెజ్జంకి లో స్వేరొస్ నేషనల్ కన్వెన్షన్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్త స్వేరస్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

# మాదిగ విద్యార్థుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.

## ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ

**తెలంగాణ వీణ/ఓయూ:**



ఎస్సీ వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటుకి కి ఆదేశాలిచ్చి 60 రోజుల్లో కచ్చితంగా కమిషన్ రిపోర్ట్ ఇవ్వాలని, ఇచ్చిన తర్వాతే తెలంగాణ రాష్ట్రంలో నూతన ఉద్యోగ ప్రకటనలు విడుదల చేయాలని అధికారులను ఆదేశించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాదిగ జాతి పక్షాన ప్రత్యేకంగా మాదిగ విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్స్ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతం కావడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నటువంటి రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహకి సబ్ కమిటీ చైర్మన్ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి మాదిగ ఎమ్మెల్యేలు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, మాదిగల పక్షపాతిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి యావత్తు అండగా నిలవాల్సిన సందర్భం ఇది అని వలిగొండ నరసింహ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన పత్రిక సమావేశంలో అన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ వీణ, హైదరాబాద్ :**

నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజక వర్గ ఎమ్మెల్యే తమను ఏమాత్రం పట్టించుకోవడం లేదని మక్తల్ కాంగ్రెస్ నాయకులు గాంధీ భవన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పార్టీ కార్యక్రమాలు ఇతర సమాచారం ఇవ్వకుండా ఏక పక్ష నిర్ణయాలతో కార్యకర్తల పై అజమాయిషీ చెలాయిస్తూ స్థానిక ఎస్ ఐ నీ అడ్డు పెట్టుకొని మండల అధ్యక్షులు కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టిస్తూ బెదిరిస్తున్నారని దీంతో రాబోయేఎన్నికల్లో పని చేయడానికి కార్యకర్తలు ముందుకు రావడం లేదని ఆయన పై చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తెచ్చారు.



# పట్నం మహేందర్ రెడ్డి కి అభినందనలు తెలిపిన బండి రమేష్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి..**

మండలి చీఫ్ విప్ గా ప్రమాణ స్వీకారం చేసిన పట్నం మహేందర్ రెడ్డి ని, బుధవారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అసెంబ్లీ ఆవరణలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మహేందర్ రెడ్డి పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, కార్యకర్తలకు, నాయకులకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. నాయకులు శేరి సతీష్ రెడ్డి, ప్రవీణ్ , అరవింద్ రెడ్డి , ఫణి కుమార్ , మణి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ గా పట్నం మహేందర్ రెడ్డి







**తెలంగాణా వీణా హైదారాబాద్**

రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ గా పట్నం మహేందర్ రెడ్డి సెక్రటరీ నరసింహా చారి సమక్షంలో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలి చీఫ్ గా సీ ఎం రేవంత్ రెడ్డి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మని,మండలిలో సీనియర్ సభ్యులుగా సభ్యులందరికీ చేదోడు వాదో డుగా ఉంటామన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందరితో కలిసి చట్ట సభల ద్వారా ప్రజలకు అందుబాటులో వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉండడం సంతోషమని, వారితో కలిసి అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర చట్ట సభల్లో సుదీర్ఘ అనుభవమున్న మహేందర్ రెడ్డి కి మండల చీఫ్ విప్ రావడం సంతోషకరమని, సీనియర్ సభ్యులుగా తోటి సభ్యులకు చేదోడు వాదోడుగా ఉంటారన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి. ప్రకాశ్ గౌడ్. ఈ ర్లపల్లి శేఖర్. మల్ రెడ్డి రంగారెడ్డి. ఎమ్మెల్సీ లు కోదండరాం,బాల్మూరి వెంకట్. ఎగ్గె మల్లేష్. ప్రభాకర్. భాను ప్రకాష్. మాజీ ఎం పి లు మధు యాష్కీ గౌడ్. గడ్డం రంజిత్ రెడ్డి.వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి .హైదారాబాద్.రంగారెడ్డి. మేడ్చల్. మల్కాజ్ గిరి.జిల్లాలకు చెందిన నాయకులు పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్.పరమేశ్వర్ రెడ్డి . రామ్మోహన్ గౌడ్.రోహిన్ రెడ్డి. భీమ్ భరత్ రినిష్ రెడ్డి హన్మంతు రెడ్డి. తది తరులు మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# వృద్ధాశ్రమం ప్రారంభించేలా చర్యలు...

## మహిళలకు వివిధ వృత్తి నైపుణ్య శిక్షణలను అందించాలి

## సిద్దిపేట లోని ప్రభుత్వ నిర్మాణ భవనాలను సందర్శించిన కలెక్టర్







**తెలంగాణా వీణా సిద్దిపేట ప్రతినిధి:**

బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణాలను పరిశీలించారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో నిర్మించిన జిల్లా సమాఖ్య భవనంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య భవనముకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంత సౌకర్యవంతంగా నిర్మించిన ఈ భవనం మహిళలు అభివృద్ధికి అవసరమైన శిక్షణలు సమావేశాలు నిర్వహించేందుకు చాలా అనుకూలంగా ఉందని వెంటనే ఈ భవనంలో ఫర్నిచర్ ను ఏర్పాటు చేసుకొని స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు కంప్యూటర్, టైలరింగ్, ఎంబ్రాయిడింగ్, మగ్గం వర్క్ తదితర పనులలో శిక్షణ ఇప్పించాలని, మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవాలని డిఆర్డిఓ ను ఆదేశించారు. ప్రభుత్వ వృద్ధాశ్రమం కోసం నిర్మించిన భవనం పరిశీలించి 25 మంది వయవృద్ధులు సౌకర్యవంతంగా ఉండేందుకు నిర్మించిన ఈ భవనంలో వెంటనే వాడుకలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని, వృద్ధాశ్రమం నిర్వహణకు ఎంపికైన స్వచ్ఛంద సంస్థతో మాట్లాడి వెంటనే వృద్ధాశ్రమం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మహిళా ప్రాంగణ భవనంలో మహిళలకు వివిధ వృత్తి నైపుణ్య శిక్షణలను అందించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి శారదను ఆదేశించారు.నర్సాపూర్ టు బిహెచ్కె కాలనీ, కెసిఆర్ నగర్ లో ఎల్ అండ్ టి వారు నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను పరిశీలించి శిక్షణ కేంద్రంలో విద్యార్థుల కొరకు ఉపయోగిస్తున్న పరికరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వృత్తి నైపుణ్య శిక్షణ చాలా ఉపయోగకరంగా ఉంటుందని శ్రద్ధ పెట్టి చక్కగా నేర్చుకొని త్వరగా జీవితంలో సెటిల్ కావాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా అధిక సంఖ్యలో నైపుణ్య శిక్షణ కొరకు విద్యార్థులు వచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సెంటర్ ప్రిన్సిపాల్ అల్లర్ స్వామికి సూచించారు.

ఏంసన్పల్లి లో నిర్మాణంలో గల జిల్లా జైలు ప్రాంగణంను పరిశీలించి నాణ్యతగా నిర్మాణ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లను మరియు సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. అదేవిధంగా జైల్ ప్రాంగణంలో స్టాఫ్ క్వార్టర్స్, కాంపౌండ్ వాల్, ఖైదీలకు అవసరమైన హాస్పిటల్, ఇతరత్రా అన్ని సౌకర్యాలు కలిగి ఉండేలా నిర్మాణాన్ని పర్యవేక్షించాలని జైలు సూపరింటెండెంట్ దశరథంకు సూచించారు. కలెక్టర్ వెంట సిద్దిపేట అర్బన్ తాసిల్దార్ తదితరులు ఉన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులకు నియామక పత్రాలు ఇవ్వండి.

**తెలంగాణా వీణా హైదారాబాద్.**

ఏళ్ల తరబడి నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న సీనియర్ నాయకులకు కనీస గుర్తింపు తో పాటు నియామక పత్రాలు అందజేయాలని నిర్మల్ జిల్లా కానాపూర్ నియోజక వర్గం నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాంధీ భవన్ కు చేరుకున్నారు. తాము ఏళ్ల తర బడిగా పార్టీకి సేవలందిస్తున్న ఇంతవరకు తమకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా నియామక పత్రం ఇవ్వడం లేదని డి సి సి అధ్యక్షులు గా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ ను కలవడానికి వచ్చారు.ఈ సందర్భంగా ఆయన ఓ ఛానెల్ ప్రతినిధి తో మాట్లాడుతూ తాము టీ ఆర్ ఎస్ పార్టీలో పని చేసి తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నామని. రాబోయేఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని తమకు ఎలాగైనా నియామక పత్రాన్ని అందజేయాలని వివరించారు.

# తన కుమార్తె వివాహానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ వీణ మల్కాజ్గిరి..**

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లా రెడ్డి తో కలిసి తన కూతురు శ్రేయా రెడ్డి వివాహానికి అక్టోబర్ 27 న హాజరై వధూ వరులను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రిక ను అందజేసిన బుధవారం మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు



# మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక బతుకమ్మ





పూలను దేవతగా పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ

నిలువెత్తు బతుకమ్మలను వివిధ రకాల రంగు రంగుల పూలతో పేర్చి అందంగా

అలంకరణ ఈ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నది.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులతో మహిళలతో బతుకమ్మ ఆడి సందడి చేసిన కలెక్టర్

ప్రథమ స్థానం సంపాదించుకున్న డిఆర్డిఓ బతుకమ్మ

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**తెలంగాణా వీణా:**

**మెదక్ ప్రత్యేక ప్రతినిధి:**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, డి డబ్ల్యు ఓ బ్రహ్మాజీ, మెప్మా పీడీ ఇందిరా , డిసిఓ కరుణ, అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో ఎల్లయ్య,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్ సంబంధిత అధికారులు జిల్లాలోని తెలంగాణ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు తో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. సుమారు గంట పాటు మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడిపాడి సందడి సందడి చేశారు. ఈ సందర్భంగా పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారు చేసిన బతుకమ్మలతో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం సందడి వాతావరణం నెలకొంది. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఇందిరా మహిళా శక్తి మెదక్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వంటకాల ప్రదర్శన, జిల్లా పర్యాటక శాఖ పర్యాటక ప్రదేశాలు స్టాల్ కలెక్టర్ పరిశీలించారు. ఈ బతకమ ఉత్సవాల ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఎంతో గనమైన పండుగని ఈ పండుగ మన తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలును బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అని అన్నారు. బతుకమ్మ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతున్నదని,బతుకమ్మ పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలోని ఉందని తెలిపారు మన పండుగ, సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అని

తెలిపారు.ఆడపడుచులు బతుకమ్మ పండుగ ను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం డి ఆర్ డి ఓ బతుకమ్మకు మొదటి బహుమతి, మెప్మా డిపార్ట్మెంటుకు

ద్వితీయ బహుమతి, మహిళా శిశు సంక్షేమ శాఖ కు తృతీయ బహుమతి జిల్లా కలెక్టర్ అందించారు.

# వ్యసనం

తెల్లవాడి ప్రతి రూపములా  
మారి హృదయ సామ్రాజ్యాన్నీ  
అమాంతం కబ్జా చేసింది

భూకక్ష్య వీడిన ఉపగ్రహములా  
పరిసరాల పరిధి దాటిన గాలి పటములా  
మనిషి జననమరణాల ప్రవాహంలో  
కాలుతున్న ఒత్తిలా చేసేస్తుంది

వర్తమాన కాలాన్నీ హరిస్తూ  
అనుబంధాలను దూరం చేసి  
పంటి కింద స్మశానమవుతుంది

అగ్గిపెట్టెలాంటి దృశ్యమాలికకు  
చూపుడు వేలే అలంభనం  
కాలమే దానికి నైవేద్యం  
విశ్రాంతి సమయము పై  
దౌర్జన్యం చేసే అందమైన యవ్వనం

శిలువ మోస్తున్న క్రీస్తులా  
ప్రతిఒక్కరీ మస్తకాలను వంచిస్తూ  
ఆలోచనల ఫ్యాక్టరికీ సెలవు ప్రకటిస్తుంది

**ఐ. చిదానందం**

## పలు దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/ యాదగిరిగుట్ట:**

ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో దుర్గామాత మండపాలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి లో,పెద్ద కందుకూరు,ధాతర్ పల్లి గ్రామాల్లో ,రాజపేట మండలం దూదివేంకటపురం, రఘునాథపురం గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత మండపాల్లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం ఆయా దుర్గామాతల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.







# అమ్మా ...నీ చల్లని చూపు మాపై చూపు

-జగదేవపూర్ బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ద నాగరాజు

-ముఖ్య అతిథిగా మాజీ ఎంపీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

-శివాజీ యూత్ ఆధ్వర్యంలో యేర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

**తెలంగాణవీణ ,జగదేవపూర్**

అమ్మా ...నీ చల్లని చెప్పు మాపై చూపుమని నీ దయ ఉంటే మాకు అన్నీ ఉన్నట్టేనని గ్రామాల్లో ఉన్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత ఆలయానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు చేసి అమ్మవారిని కోరుకున్నామని తెలిపారు . ఈ సందర్భంగా జగదేవపూర్ మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గ మాత ఆలయ సన్నిధిలో గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు. ముందుగా అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి సహకరించినటువంటి బుద్ధ నాగరాజు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని ఇలా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మీపై ఎప్పటికీ అమ్మా చూపు ఉంటుందని మీ పిల్లా పాపలు కలకాలం సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో వారు పండించిన పంటలలో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి సహకరించినటువంటి వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ కవితా శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు దాచారం కనకయ్య, బాలయ్య ,భాస్కర్ ,బండ శ్రీను ,శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు



# గెరిల్లా పోరాట యోధుడు ఎర్నస్టో చెగువేరా..

## -సామాజిక పురోగతికి సోషలిజమే మార్గం

## -కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**తెలంగాణవీణ, కాప్రా**

గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి,మూర్తీ భవించిన మానవత్వం వంటి విలువలు కలిగిన మహనీయుడు ఎర్నస్టో చెగువేరా అని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. చేగువేరా 57వ వర్ధంతిని ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో చెగువేరా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని వారు ఉద్ఘాటించారు. వంద పండ్లను ఒక్కడే దాచుకోవడం క్యాపిటలిజం- ఉన్నదాంట్లో అందరూ పంచుకోవడం కమ్యూనిజం అని చెప్పిన చేగువేరా మాటలు ప్రజా ఆకాంక్షలకు అద్దం పడుతుందనన్నారు. చెగువేరా అమెరికన్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో క్యూబా వైద్యులు పర్యటించి కరోనా బారిన పడిన వారికి వైద్య సేవలను అందించిన



మానవతావాదులుగా నిలిచారని, దీనికి కారణం చెగువేరా దార్శనికత అని, క్యూబాలో 80శాతానికి పైగా ప్రజానీకం వైద్యులేనన్నారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని మనమే దాన్ని పోరాడి సాధించుకోవాలనీ, అన్న చేగువేరా మాటలు నేటి ప్రపంచానికి పోరాట పటిమను చూపుతుందని వారు ఉద్ఘాటించారు. చేగువేరా తిరగని ప్రాంతం లేదు. పోరాడని క్షణం లేదు. పోరాటమే ఊపిరిగా బతికిన ఉద్యమకారుడాయన్నారు.అర్జెంటీనాలో ఊపిరి పోసుకున్నది మొదలు, బొలీవియాలో ఊపిరి ఆగిపోయే వరకు ప్రజల కోసమే పనిచేసిన విప్లవకారుడని, ఒక మనిషి ఎలా జీవించాలో ఆచరణలో చూపిన సాహసి చేగువేరా అని వారు కొనియాడారు. ఒక మార్పు, మెరుగైన జీవితం - అంటే ప్రామాణికమైన జీవన సౌకర్యాలు. ఇల్లు. ఆరోగ్యం, ఉద్యోగం, హింసకు తావులేని మన పరిసరాలు, అణిచివేత లేని మానవ సంబంధాలు, తారతమ్యం లేకుండా ఆటలాడుకునే చిన్న పిల్లలు. ఇవన్నీ ఒక్కళ్ళకే ఉంటే ఆ సమాజంలో పైన పేర్కొన్నవన్నీ ఉంటాయన్నారు. తాను జీవితాంతం ఏ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాడో అదే అతన్ని ఫ్యాషన్ - ఐకాన్ గా మార్చేసి, ఆయన పేరుమీద వందల కోట్ల వ్యాపారం చేయడం విషాదకరమన్నారు. కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, నేతలు రాజమౌళి, కళ్యాణ్,అనీల్ కుమార్, జగన్, రఘు లు పాల్గొన్నారు.

# డాక్టరును బెదిరించిన కేసులో ఐదుగురు నకిలీ విలేకర్ల పై కేసు నమోదు

**తెలంగాణవీణ, హైదరాబాద్**

దసరా మామూళ్లు ఇవ్వాలంటూ ఓ ప్రైవేటు ఆసుపత్రి డాక్టర్ ను బెదిరించిన ఆన్ లైన్ రిపోర్టర్లపై శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ లో బుధవారం కేసు నమోదైంది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ రోడ్డులోని శ్రీ లక్ష్మినర్సింగ్ హెమ్ ఆసుపత్రికి ఆన్ లైన్ పేపర్ల రిపోర్టర్ల మంటూ డాక్టర్ లక్ష్మికాంత్ రెడ్డిని దసరామామూళ్లు ఇవ్వాలని రాజేష్ గౌడ్ (మనస్సాక్షి), సాయికిరణ్ రెడ్డి ( నమస్తే జ్యోతి) , ప్రతాప్ ( జ్యోతి) , సుధాకర్ గౌడ్ ( సూర్యవెలుగు), మల్లేష్ గౌడ్ ( నేటిప్రస్తానం )లు డిమాండ్ చేయడంతో డాక్టర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారిని సముదాయించి సదరు డాక్టరు కొంత మేరకు నగదు ముట్టజెప్పుతానని ప్రయత్నించినప్పటికీ మేము అడిగిందే ఇవ్వాలంటూ బెదిరింపులకు పాల్పడంతో దిక్కు తోచని పరిస్థితుల్లో స్థానిక పోలీసులను ఆశ్రయించినట్లు సీఐ తెలిపారు. అలాగే ప్రతి మండల , .జిల్లా కేంద్రాల్లో విచ్చల విడిగా యూట్యూబ్, ఆట్యూబ్ , ఎట్యూబ్ అంటూ ఎవరికి తెలియని ట్యూబ్ లతో పాటు ఆన్ లైన్ పేపర్ల తో అక్రమ నిర్మాణాలు, బోర్లు దగ్గర, అనాధికారిక కార్యాకలాపాల్లో తలదూరుస్తూ వారు చెప్పిందే వేదం, ముట్టచెప్పిందే సొమ్ము అన్న చందానా వారి వ్యవహారం నడవడంతో బాధితుల ఆక్రోశాన్ని భరించలేక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే పరిస్థితి నెలకొంది. డిస్ప్లే పేపర్లు, శాటిలైట్ చానల్స్ వారికే గుర్తింపు ఉంటుంది . ఎవరైనా ఊరు పేరు లేని పేపర్లు , యూట్యూబ్ చానల్స్ అంటూ వచ్చి బెదిరింపులకు పాల్పడితే వారిని అక్కడే నిర్బందించి తమకు ఫిర్యాదు చేయాలని సీఐ తెలిపారు.

# నక్సలైట్ల పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తున్న ముఠా అరెస్టు.

**తెలంగాణ వీణ/ఓయూ:**

నిషేధిత నక్సలైట్ సంస్థ జై భీమ్ గ్రూప్ పేరుతో బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న ఓ ముఠాను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ మేరకు ఈస్ట్ జాన్ డీసీపీ బాలస్వామి, ఏసిపి జగన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తార్నాకలోని కళాకృతి అపార్టుమెంట్ నివాసి రైల్వే కాంట్రాక్టర్ జి. సురేష్ (45)కు గత నెల 26న 9490412513 నెంబర్ నుంచి వాట్సప్ కాల్ చేసి తాము సీపిఐ ఎంల్ గ్రూప్ నుంచి మాట్లాడుతున్నాం తమకు రూ. 5 కోట్లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. మీ అడ్రస్. మీ కుటుంభ సభ్యుల అందరి అడ్రస్ మాకు తెలుసు, డబ్బులు ఇవ్వకపోతే హతమారుస్తామంటూ బెదిరించారు. పోలీసులకు సమాచారం ఇస్తే మీ అంతు చుస్తామని చెప్తూ 12 గంటల వ్యవధిలో డబ్బులు ఏర్పాటు చేయాలనీ ఫోన్ పెట్టేసారు. తరువాత రోజు మరో నెంబర్ తో రెండు పర్యాయాలు ఫోన్ చేశారు. కానీ సురేష్ స్పందించకపోవడంతో వాట్సప్లో మెసేజ్లు పెట్టి మరి బెదిరించారు. భయపడిపోయిన సురేష్ పోలీసులకు గత నెల 30న ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు సలోంక ప్రసాద్(36) ఇంటీరియర్ డిజైనర్, కాప్రా, రత్లావత్ రవినాయక్(29) ఆటో డ్రైవర్ ఆల్విన్ కాలనీ మియాపూర్. కమ్మరి శేషప్ప (37) కార్పెంటర్ షాబాద్ మండలం, మందగుల సత్తయ్య(37) వ్యవసాయం, షాబాద్ మండలం ఈ నలుగురు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. వారి వద్ద నుంచి సెల్ఫోన్, సిమ్ కార్డులు. కొంత నగదు స్వాదీనం చేసుకున్నారు.



# తార్నాక చింతల్లో అన్నదాన కార్యక్రమం

**తెలంగాణ వీణ/తార్నాక:**


తార్నాక చింతల్లో అన్నదాన కార్యక్రమం తార్నాక: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తార్నాక చింతల్ బస్తీలో కొలువైన అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాంబాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో చింతల్ హరిబాబు, మనోహర్. లక్ష్మణ్, రాజు, శివ తదితరులున్నారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం.
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

- యువ కిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాదా వితరణ కార్యక్రమం
- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**తెలంగాణా వీణా: , దుబ్బాక ప్రతినిధి**

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని అమ్మ ఆశీర్వాదంతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నామని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున దుబ్బాక పట్టణంలో యువకిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రో త్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన సామూహిక కుంకుమార్చన అన్నప్రసాద కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాతగా ఐరేని సాయి తేజ గౌడ్ భక్తులకు అన్న ప్రసాదం అందించడం పట్ల సాయి తేజ గౌడుని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువ కిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవ రాత్రోత్సవములు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అమ్మ దయతో నియోజకవర్గంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో కొనసాగాలని అమ్మవారిని కోరుకున్నా మన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి యువకిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి , జిల్లా ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్ , నాయకులు ఉశయ్య గారి రాజిరెడ్డి , శ్రీరామ్ నరేందర్, గాంధారి నరేందర్ రెడ్డి, ఆక్కు స్వామి , తునికి సురేష్ , బాస మధు తదితరులు పాల్గొన్నారు.

# 'సమాజ్వాది పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహనీయుల వర్ధంతులు... జయంతీ వేడుకలు

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

మాన్యవార్ కాన్సిరాం వర్ధంతి అక్టోబర్ 9 నుండి మొదలై నేతాజీ మూలయం సింగ్ యాదవ్, డాక్టర్ రామ్ మనోహర్, లోహియ వర్ధంతు లతోపాటు లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ జయంతిని కూడా అక్టోబర్ 9 నుండి 12 వరకు సమాజ్వాది పార్టీ నిర్వహిస్తు%శీ%దని నాయకులు పేర్కొన్నారు.కాన్షిరాం వర్ధంతి వేడుకలో పలు సమాజ్వాది రాష్ట్ర నాయకులు భాగం పంచుకున్నారు. భారతదేశ రాజకీయాలను మలుపు తిరగటంలో కాన్షిరామ్ నాయకత్వం కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా 'మిలే మూలాయం కాన్షిరాం' జోడితో ఉత్తరప్రదేశ్ రాజకీయాలలో దళిత, ఓ బి సి, మైనారిటీలు అధికారాన్ని అందుకోవటంలో ముఖ్యపాత్ర వహించారు. ఇది స్వాతంత్ర్య అనంతరం భారత దేశ చరిత్రలో గొప్ప మలుపు. వ్యవస్థీకృతమైన కాంగ్రెస్- బిజెపి లను ఓడించి మూలయం సింగ్ యాదవ్ నాయకత్వంలో ఎస్పీ, బీఎస్పీలు 1993 లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినారు. దీని పర్యవసానం దేశంలో నలుమూలల ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓ బీసీల రాజకీయ చైతన్య%శీ% ముందుకు వచ్చింది.

సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ 2024 జనరల్ ఎలక్షన్స్ లో సామాజిక న్యాయం ప్రాధాన్యత పెరగడానికి బీసీ, బహుజన చైతన్యం ఎంతో తోడ్పడిందని అన్నారు.




దాంట్లో భాగంగా అఖిలేష్ యాదవ్ పిడిఏ వ్యూహంతో పలు చిన్న కులాలకు టికెట్లు ఇచ్చి భాగస్వామ్యం కల్పించడంతో బిజెపిని ఓడించడం సులభమైంది అన్నారు. ముఖ్యంగా కులగనన, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ చైతన్యంతో ఎస్సీ, బీసీలు కదలడంతో బిజెపి ఓడిపోవడం జరిగింది. ఇదే ఎజెండా నేడు దేశస్థాయిలో చర్చనీయాంశమయ్యింది. సింహాద్రి మాట్లాడుతూ తెలంగాణలో కులగనన అంశం బలంగా రాజకీయ చర్చతో ఉద్యమం వైపు నడుస్తున్నది. జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ఇండియా అలయన్స్ లో భాగంగా సామాజిక న్యాయ ఎ జెండాని జాతీయ ఎజెండాగా చేయడంలో సఫలీకృతులైనారు. కాన్సిరాం వర్ధంతి సభలో రాష్ట్ర నాయకులు ఉపన్యసిస్తూ కాంగ్రెస్ పార్టీ తన కామారెడ్డి ఎలక్షన్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కులగననను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. దాంతోపాటు స్థానిక సంస్థలలో జరగబోయే ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతనే ఎన్నికలకు పోవాలని కోరారు. సామాజిక న్యాయం ద్వారానే బీసీ, ఎస్సీలకు అధికారం వస్తుందని అన్నారు. సమాజ్వాది పార్టీ డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆలోచన విధానంతోపాటు కాన్షిరామ్ గారి స్ఫూర్తితో, మూలయం సింగ్ యాదవ్, పోరాటంతో ముందుకు పోతుందని తెలిపారు.సమాజ్వాది పార్టీ తెలంగాణలో బీసీలను అధికారం వైపు నడిపిస్తూ వెనుకబడిన వర్గాల విముక్తికై పోరాడుతుందని గోవర్ధన్ పేర్కొన్నారు. కులగనన ఒక విప్లాత్మకరమైనదని, 'పిచ్డొంకా ఇంక్విలాబ్' (వెనుకబడ్డోల్ల విప్లవం) కోసం సమాజ్వాది పార్టీ ఎల్లప్పుడు ఉద్యమిస్తుందని పలు వక్తలు అన్నారు.హైదరాబాదులో నిర్వహించిన కాన్షిరాం వర్ధంతి సభలో రాష్ట్ర నాయకులైన మహమ్మద్ వజీద్, రిజ్వాన్, శ్రీహరి ముదిరాజ్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం


## కిడ్నాప్ చేసిన జవాన్లలో ఒకరి హతం

**శ్రీనగర్,అక్టోబర్ 9(తెలంగాణ వీణ):**

అనంత్‌నాగ్ జిల్లాలో ఇద్దరు ఆర్మీ జవాన్లను ఉగ్రవాదులు మంగళవారం కిడ్నాప్ చేశారు. భద్రతా దళాలు కిడ్నాప్ అయిన ఆర్మీ జవాన్ల కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. కిడ్నాప్‌కు గురైన ఇద్దరు జవాన్లలో అహ్మద్ భట్ అనే జవాన్ ఉగ్రవాదుల నుంచి తప్పించుకున్నారు. బుధవారం సెర్చ్ ఆపరేషన్‌లో అనంత్‌నాగ్ జిల్లాలోని ఉత్రాసులోని సాంగ్లాన్ అడవి ప్రాంతంలో భద్రతా దళాలకు బుల్లెట్ గాయాలతో అహ్మద్ భట్ కనిపించారు. దీంతో ఈ జవాన్‌ని వెంటనే చికిత్స కోసం భద్రతా సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆర్మీ అధికారి తెలిపారు. కిడ్నాప్‌కు గురైన మరో జవాన్ మృతి చెందారు. మృతి చెందిన జవాను శరీరంపై బుల్లెట్ గాయాలు ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇటీవల, ఉగ్రవాదులను మట్టుబెట్టే ప్రయత్నంలో భాగంగా భారత ఆర్మీ జమ్మూ కాశ్మీర్ పోలీసులు, కజ్వాన్ అటవీ ప్రాంతంలో కెకర్నాగ్‌లో అక్టోబర్ 8వ తేదీన సెర్చ్ ఆపరేషన్స్ చేపట్టాయని శ్రీనగర్ చెందిన చినార్ ఆర్మీ బృందం ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ ఆపరేషన్‌లో ఉగ్రవాదులు ఇద్దరు జవాన్లను కిడ్నాప్ చేశారని ఆర్మీ తెలిపింది.

# సద్దుల బతుకమ్మ పండుగకు భారీ ఏర్పాట్లు : కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్**



చిల్కానగర్ డివిజన్లోని బతుకమ్మ సంపు పనులను స్వయంగా కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీ పార్కులో సద్దుల బతుకమ్మకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని సంపు మరమ్మత్తులు, సంపూలో ఏర్పాటుచేసిన విగ్రహాలకు పెయింటింగ్ పనులను దగ్గరుండి పర్యవేక్షించిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్, అనంతరం వారు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రతి కాలనీకి మరియు బస్తీ వాసులకి బతుకమ్మ నిమజ్జనానికి కావలసిన ప్లాస్టిక్ కవర్లను అదేవిధంగా జెసిపి తో గుంటలు ఏర్పాట్లు అదేవిధంగా సంపుల వద్ద బతుకమ్మ ఆడే ప్రాంగణంలో సోడియం పేపర్ లైట్ల ఏర్పాటు కూడా చేస్తున్నామని తెలిపారు.అన్ని కాలనీల మరియు బస్తీ అసోసియేషన్ కార్యవర్గానికి ప్లాస్టిక్ కవర్లు కార్పొరేటర్ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్ ,శ్యామ్ ,బాలు ,బంటి మరియు పలు కాలనీల బస్తీల అధ్యక్ష కార్యదర్శులు మొదలగువారు పాల్గొన్నారు.





# ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ వేదిక మార్పు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సన్నాహాల్లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బిజీగా ఉంది. ఈ ఐసీసీ టోర్నీ వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనుంది. అయితే, టీమ్ ఇండియా భాగస్వామ్యానికి సంబంధించి ఇప్పటికీ పరిస్థితి స్పష్టంగా లేదు. 2008 నుంచి భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించలేదు. ఇలాంటి పరిస్థితుల్లో 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్ వెళ్లే అవకాశాలు చాలా తక్కువ. ఇదిలా ఉంటే, ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు సంబంధించి ఒక పెద్ద అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ టోర్నీ చివరి మ్యాచ్ పాకిస్థాన్ వెలుపల నిర్వహించే అవకాశం ఉంది. భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య సంబంధాలు చాలా కాలంగా బాగా లేవు. దీని కారణంగా భారత జట్టు ఈ దేశంలో పర్యటించలేదు. ఈ కారణంగా, రెండు జట్ల మధ్య ఎటువంటి సిరీస్‌లు జరగడం లేదు. ఐసీసీ టోర్నమెంట్లు, ఆసియా కప్ సమయంలో మాత్రమే భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్‌లు జరుగుతాయి. టెలిగ్రాఫ్ నివేదిక ప్రకారం, ఈ టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో ఆడవచ్చు. ఈ టోర్నీ చివరి మ్యాచ్ లాహోర్‌లో జరగనుంది. అయితే, టీమ్ ఇండియా ఫైనల్ చేరితే ఫైనల్ మ్యాచ్ కూడా పాకిస్థాన్ బయటే జరగడంతో ఈ మ్యాచ్ దుబాయ్‌లోనే జరిగే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియా తన గ్రూప్ దశ మ్యాచ్‌లన్నింటినీ పాకిస్తాన్ వెలుపల ఆడుతుంది. సెమీ-ఫైనల్‌కు చేరుకున్న తర్వాత కూడా వేదికలో మార్పులు చేయవచ్చని నమ్ముతారు. ప్రస్తుతం రెండు సెమీఫైనల్‌లు పాకిస్థాన్‌లో మాత్రమే జరగాల్సి ఉంది. 2023 ఆసియా కప్‌కు ఆతిథ్యం కూడా పాకిస్థాన్‌కే దక్కింది. అయితే అప్పటికి కూడా భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించలేదు. టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించారు. టీమిండియా తన అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడింది. ఫైనల్ కూడా ఇక్కడ జరిగింది. అంటే అదే ఫార్ములా మరోసారి ప్రయత్నించవచ్చు. దాదాపు 8 ఏళ్ల నిరీక్షణ తర్వాత మళ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ రాబోతోంది. అదే సమయంలో, ఈ టోర్నమెంట్ గత 29 ఏళ్లలో పాకిస్తాన్ గడ్డపై జరిగిన మొదటి %×జజ% ఈవెంట్ కూడా. ముసాయిదా షెడ్యూల్ ప్రకారం, టీమ్ ఇండియా తన అన్ని మ్యాచ్‌లను లాహోర్‌లో ఆడాలి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో టీమిండియా తన తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత ఫిబ్రవరి 23న న్యూజిలాండ్‌తో రెండో మ్యాచ్ ఆడనుంది. అదే సమయంలో, టోర్నమెంట్ హోస్ట్, దాని చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో మార్చి 1న భారత్ గ్రూప్ దశలో మూడో, చివరి మ్యాచ్ ఆడనుంది. అయితే టీమ్ ఇండియా పాకిస్థాన్‌లో పర్యటించకపోతే ఈ మ్యాచ్‌లన్నింటి వేదికల్లో మార్పులు కనిపించవచ్చు.

# ఐసీసీ నుంచి ఊహించని గిఫ్ట్ పట్టేసిన హార్దిక్ పాండ్యా



ఐసీసీ కొత్త ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు ఊహించని సర్‌ప్రైజ్ పొందారు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. ఐసీసీ కొత్త ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు ఊహించని సర్‌ప్రైజ్ పొందారు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. బంగ్లాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో 39 పరుగులతో విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన హార్దిక్.. బౌలింగ్‌లోనూ 1 వికెట్ తీయగలిగాడు. తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించిన పాండ్యా.. ప్రస్తుతం టీ20 ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్ జాబితాలో 4 స్థానాలు ఎగబాకి 3వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ హార్దిక్ తన ప్రదర్శనను కొనసాగిస్తే నంబర్ 1గా నిలిచే అవకాశం ఉంది. హార్దిక్ 216 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉండగా, ఇంగ్లండ్‌కు చెందిన లియామ్ లివింగ్‌స్టన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆయనతో పాటు నేపాల్‌కు చెందిన దీపేంద్ర సింగ్ ఐరీ రెండో స్థానంలో ఉన్నారు. దానికితోడు బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రవీంద్ర జడేజా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. దానిని సద్వినియోగం చేసుకున్న జడేజా టెస్టు ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. 468 రేటింగ్ పాయింట్లతో జడేజా మొదటి స్థానంలో ఉండగా, 358 రేటింగ్ పాయింట్లతో ఆర్ అశ్విన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే, బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన చేసిన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, ఐసీసీ టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో కూడా చాలా ప్రయోజనం పొందాడు, ప్రస్తుతం, బుమ్రా 870 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో ఉన్నాడు. అతనితో పాటు బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచిన యశస్వి జైస్వాల్ ఐసీసీ టెస్టు బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో 2 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జైస్వాల్ 792 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

## అభిమాని కోసం కారు ఆపిన రోహిత్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి తన మంచి మనసు చాటు కున్నాడు. ముంబై లోని ఓ సిగ్నల్ వద్ద అభిమానికి సెల్ఫీ ఇచ్చాడు. అంతేకాదు షేక్ హ్యాండ్ ఇచ్చి.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. 'హిట్‌మ్యాన్ గ్రేట్', 'రోహిత్ సూపర్' అంటూ ఫాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌లో ఆడిన రోహిత్ శర్మ.. న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు. ఆక్టోబర్ 16 నుంచి బెంగళూరులో జరగనున్న తొలి టెస్టు కోసం రోహిత్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ప్రాక్టీస్ చేసేందుకు రోహిత్ తన లంబోర్ఘిని కారులో ముంబైలోని జియో పార్క్ స్టేడియంకు వెళ్తుండగా ఓ సిగ్నల్ వద్ద ఆగాడు. ఆ సమయంలో హిట్‌మ్యాన్‌ను చూసిన ఓ లేడి ఫ్యాన్.. కారు వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్ళింది. సెల్ఫీ అడగ్గానే రోహిత్ ఫోటోకు ఫోజు ఇచ్చాడు. ఈ రోజు తన బర్త్‌డే అని ఆమె చెప్పగా.. షేక్ హ్యాండ్ ఇచ్చి విషెష్ తెలియజేశాడు. దాంతో ఆ అమ్మాయి సంతోషపడిపోయింది.



## రూట్ ఏకంగా 18 సెంచరీలు బాదాడు..!

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో తన డ్రీమ్ రన్‌ను కొనసాగిస్తున్నాడు. రూట్ గత మూడేళ్ల కాలంలో 16 హాఫ్ సెంచరీలు, 18 సెంచరీల సాయంతో 4600 పైచిలుకు పరుగులు చేశాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో ఇన్ని సెంచరీలు కాని, ఇన్ని పరుగులు కాని ఏ ఆటగాడూ చేయలేదు. ప్రస్తుత తరంలో అత్యుత్తమ ఆటగాళ్లుగా చెప్పుకునే కోహ్లి, విలియమ్సన్, స్టీవ్ స్మిత్ సైతం? రూట్ చేసినన్ని సెంచరీలు కాని, పరుగులు కాని చేయలేకపోయారు. రూట్ తాజాగా పాక్‌పై సెంచరీ చేసి తన సెంచరీల సంఖ్యను 35కు పెంచుకున్నాడు. ఈ సెంచరీ అనంతరం సోషల్‌మీడియాలో ఓ ఆసక్తికర గణాంకం చక్కర్లు కొడుతుంది. 2021 ఆరంభంలో రూట్ కేవలం 17 సెంచరీలు మాత్రమే చేస్తే.. అప్పుడు కోహ్లి సెంచరీల సంఖ్య 27గా ఉండింది. అదే ఇప్పుడు (2024లో) టెస్ట్‌ల్లో కోహ్లి సెంచరీల సంఖ్య 29గా ఉంటే.. రూట్ సెంచరీల సంఖ్య ఏకంగా 35కు చేరుకుంది. ఈ ఫిగర్స్‌ను సగటు టీమిండియా అభిమాని జీర్ణించుకోలేనప్పటికీ ఇది నిజం. ఈ గణాంకాలను బట్టి చూస్తే రూట్ ఏ రేంజ్‌లో సెంచరీల మోత మోగిస్తున్నాడో ఇట్టే అర్దమవుతుంది. రూట్ ఈ మధ్యకాలంలో కోహ్లి ఒక్కడికే కాదు ఫాబ్‌లో మిగతా ఇద్దరికి (విలియమ్సన్, స్టీవ్ స్మిత్) కూడా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. 2021లో స్టీవ్ సెంచరీల సంఖ్య 26గా ఉంటే ప్రస్తుతం అతని సెంచరీల సంఖ్య 32గా ఉంది. 2021లో విలియమ్సన్ సెంచరీల సంఖ్య 24గా ఉంటే ఇప్పుడు అతని సెంచరీల సంఖ్య 32గా ఉంది. కోహ్లితో పోలిస్తే సెంచరీల విషయంలో విలియమ్సన్, స్టీవ్ స్మిత్ కాస్త మెగ్గానే కనిపిస్తున్నా, రూట్ ఈ ఇద్దరికి కూడా అందనంత ఎత్తుకు ఎదుగుతున్నాడు.




విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండె విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024


# అభిషేక్ పోరెల్‌ను రిటైన్ చేసుకోనున్న ఢిల్లీ

ద

ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించి రిటెన్షన్ రూల్స్‌ను ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తంగా ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు ఫ్రాంచైజీలకు అవకాశం ఇచ్చింది. ఇందులో రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) ఆప్షన్ కూడా ఉంది. అక్టోబర్ 31లోపు రిటెన్షన్ జాబితాను అన్ని ఫ్రాంచైజీలు సమర్పించాల్సి ఉంటుంది. ఇక నవంబర్‌లో మెగా వేలం జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) తమ రిటెన్షన్ లిస్ట్‌ను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. నలుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుని.. ఇద్దరు విదేశీ ప్లేయర్లను ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా తిరిగి దక్కించుకోవాలని ఢిల్లీ క్యాపిటల్స్ చూస్తోందని సమాచారం. టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ రిటెన్షన్ లిస్ట్‌లో ప్రథమ ఎంపికగా ఉన్నాడు. పంత్ ఢిల్లీ కెప్టెన్ అన్న విషయం తెలిసిందే. స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ రెండో ఎంపికగా, స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ మూడో ఎంపికగా ఉన్నారు. ఇక అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా భారత యువ వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్‌ను రిటైన్ చేసుకోవాలని ఢిల్లీ భావిస్తోందట. వికెట్ కీపింగ్ సహా హిట్టింగ్ చేయడం అతడికి కలిసొచ్చే అంశం. విదేశీ ప్లేయర్లు జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్, ట్రిస్టన్ స్టబ్స్‌ను ఆర్‌టీఎమ్‌తో దక్కించుకోవాలని డీసీ చూస్తోందని తెలుస్తోంది. ఐపీఎల్ 2025 నిబంధనల ప్రకారం.. రిటైన్ చేసుకునే మొదటి ఆటగాడికి ఫ్రాంఛైజీ రూ.18 కోట్లు ఇవ్వాలి. రెండో ఆటగాడికి రూ.14 కోట్లు, మూడో ఆటగాడికి రూ.11 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. నాలుగు, అయిదవ ఆటగాడికి వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. అన్‌క్యాప్డ్ ఆటగాడికి 4 కోట్లు ఇవ్వాలి. అభిషేక్ పోరెల్‌కు 4 కోట్లు దక్కనున్నాయి. అంటే అతడికి జాక్‌పాట్ తగలనుంది. గత సీజన్‌లో అభిషేక్ 327 పరుగులు చేశాడు.


తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సినిమా


10 గురువారం, అక్టోబర్ 2024



## యానిమల్‌తో ప్రశంసలు ..విమర్శలూ ఎదుర్కొన్నా

# నటి తృప్తి డిమ్రి వెల్లడి




యానిమల్' మూవీతో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్ననటి త్రిప్తి డిమ్రి ఆ సినిమా తర్వాత ఆమెకు బాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కాయి. తన తదుపరి చిత్రం 'విక్కీ విద్య కా వో వాలా వీడియో' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. 'యానిమల్' తర్వాత తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడారు. ఆ సినిమా వల్ల ఫేమ్ మాత్రమే కాదు విపరీతమైన విమర్శలు చూశానని అన్నారు.యానిమల్' విడుదలయ్యాక ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. జోయాగా యాక్ట్ చేసినందుకు నన్ను చాలామంది తిట్టారు. సోషల్‌మీడియా వేదికగా పలువురు నెటిజన్లు అసభ్యంగా ట్రోల్ చేశారు. వాటిని ఎలా తట్టుకోవాలో అర్థం కాలేదు. అలాంటి విమర్శలు ఎదుర్కొంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఎంతో బాధపడ్డా. మానసికంగా ఆవేదనకు గురయ్యా. దానినుంచి బయటకు రావడం కోసం మూడు రోజుల పాటు ఏడుస్తూనే ఉన్నా. దానివల్ల బాధ కాస్త తగ్గింది. మనసు శాంతించింది. ఆ సమయంలో నా సోదరి ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. నువ్వు ఏం చేశావో నీకు తెలుసు. కాబట్టి ఇతరుల మాటలు పట్టించుకోకు అని ధైర్యం చెప్పిందని తెలిపారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించిన చిత్రం 'యానిమల్'. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. జోయాగా అలరించారు త్రిప్తి డిమ్రి. కథలో భాగంగా ఆమెపై కొన్ని ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించారు. ఆ సీన్స్‌పై పలువురు అభ్యంతరం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత త్రిప్తికి దేశవ్యాప్తంగా అభిమానులు ఏర్పడ్డారు. 'నేషనల్ క్రష్' అని ట్యాగ్ ఇచ్చారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమపై గతంలో ఓ సందర్భంలో మాట్లాడారామె. 'బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. 'లైలా మజ్ను' తర్వాత నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారని చెప్పారు.

# ఫీమేల్ లీడ్ రోల్‌గా సంయుక్త మూవీ

## క్లాప్ కొట్టిన నటుడు దగ్గుబాటి రానా

భీమ్లా నాయక్' సినిమాలో పవన్ కళ్యాణ్, నిత్యా మీనన్ ఒక జంటగా నటిస్తే.. మరో జంటగా రానా దగ్గుబాటి, సంయుక్త నటించారు. ఈ సినిమాలో నిత్యామీనన్ పాత్రకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో అంతే ప్రాముఖ్యత సంయుక్త పాత్రకు కూడా ఉంటుంది. ఆ పాత్రలు వారిద్దరికీ మంచి పేరునే తెచ్చిపెట్టాయి. ఇక ఇప్పటి వరకు హీరోల పక్కన నటిస్తూ సక్సెస్ అందుకుంటున్న సంయుక్త తొలిసారి ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ థ్రిల్లర్‌తో తన సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్న చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమవగా.. ఈ సినిమాకు క్లాప్‌ను 'భీమ్లా నాయక్'లో తనకు భర్తగా నటించిన రానా దగ్గుబాటి కొట్టారు. ఈ సినిమా వరుస బ్లాక్‌బస్టర్స్ సినిమాలతో అలరిస్తున్న టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త తొలిసారిగా ఫీమేల్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సెన్సేషనల్ హిట్ చిత్రాలను అందించిన సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండా నిర్మించనున్న ఈ చిత్రానికి యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 6గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సంయుక్తనే సమర్పిస్తోంది. బుధవారం రామానాయుడు స్టూడియోస్‌లో పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.






# త్వరలోనే బాహుబలి పెళ్లి...!

బాహుబలి ప్రాంఛైజీతో గ్లోబల్ స్టార్‌గా మారిన ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసే పనిలో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ప్రభాస్ పేరు చెప్పేస్తారు. ఇంతకీ స్టార్ యాక్టర్ ఎప్పుడు పెండ్లి పీటలెక్కబోతున్నాడన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోతుంది. త్వరలోనే వెడ్డింగ్ అంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నా.. దీనిపై అధికారికంగా క్లారిటీ రావడం లేదు. అయితే తమ ఫేవరేట్ హీరో ఎప్పుడు ఓ ఇంటివాడు కాబోతున్నాడన్న దానిపై ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ఇటీవలే విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. పెండ్లిపై నెలకొన్న ట్విస్ట్‌కు ఫుల్ స్టాప్ పెట్టేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రభాస్ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే ఉంటుంని చెప్పింది శ్యామలా దేవి. అయితే ఇంతకీ ఎవరా అమ్మాయనేది మాత్రం చెప్పలేదు. ప్రభాస్ ప్రస్తుతం కల్కి 2898 ఏడీ సీక్వెల్, సలార్ 2, రాజా సాబ్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇవే కాకుండా స్పిరిట్, కన్నప్ప, ఫౌజీ చిత్రాలు కూడా ప్రభాస్ ఖాతాలో ఉన్నాయి. మరి ప్రభాస్ నుంచి పెండ్లి ప్రకటన ఎప్పుడుంటుందనేది సర్వత్రా ఆసక్తిగా మారింది.

# వార్-2లో విలన్‌గా ఎన్టీఆర్




తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ ఎన్‌టిఆర్31తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ –హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడి గా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.

# జనక అయితే గనక రిలీజ్ ట్రైలర్ విడుదల

టాలీవుడ్ కుర్ర హీరో సుహాస్ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్న వదనం, శ్రీరంగ నీతులు, గొర్రె పురాణం అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాలను అందుకున్న ఈ యువ నటుడు ఇప్పుడు మళ్లీ ఒక కొత్త స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. సుహాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక' సినిమాకు సందీప్‌రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తుండగా.. బలగం, లవ్‌మీ వంటి విభిన్న తరహా సినిమాల తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తే.. ఎల్‌కేజీ, యూకేజీలకే లక్షలు వసూలు చేస్తున్న ఈ కాలంలో ఒక మిడిల్ క్లాస్ యువకుడు(సుహాస్) తనకు పిల్లలు పుడితే వారిని ఎలా పెంచాలి, ఎలా చదివించాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఈ కాలంలో పిల్లలను పెంచడం కష్టమని పిల్లలు వద్దనుకుంటున్నా సుహాస్‌కు సడన్‌గా తన భర్య గర్భవతి అంటూ షాక్ ఇస్తుంది.












Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written